క్లుప్తంగా

ఉత్తమ పురస్కారాల ప్రదానం

మొగుళ్లపల్లి: మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్నాందుకుగానూ సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలను మండల కేంద్రంలో ప్రదానం చేశారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకు, పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సారంగపాణిని, రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ అవినీతి లేకుండా పాలనా పారదర్శకంగా ప్రజలకు సేవలందిస్తున్నందుగానూ మొట్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి జంపాల సుజాతను సహా చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు, చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ అవార్డులను అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహ చట్టం మండల అధ్యక్షుడు కమలాపురం విజేందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రాష్ట్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, సీనియర్ జర్నలిస్టు రాళ్ల బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



కాళేశ్వరం: పంద్రాగస్టును సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంపీడబ్ల్యూ ఉద్యోగి సాయికిరణ్‌లను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ మేరకు కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత, ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఆలయ డైరెక్టర్ శ్యాంసుందర్ దేవుడ, నాయకులు మధు, మోహన్‌రెడ్డి, నాగరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

బెల్ట్, షూ పంపిణీ



భూపాలపల్లి అర్బన్: మండలంలోని గొర్లవీడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన దిండిగాల శైలజహరిప్రసాద్‌లు బెల్ట్, టై, షూలను మంగళవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు రఘుపతి, సునీత, మమత, మేరీభాయి, సదాశివుడు, సామల భాస్కర్, మార్కండేయ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉపేందర్ పాల్గొన్నారు.

డ్యూయల్ డెస్క్‌ల అందజేత



టేకుమట్ల: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మండలంలోని ఆశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలత, ఉప సర్పంచ్ దూబల రాజయ్య, దబ్బెట వెంకటాచార్యులు, సరోత్తంరెడ్డి, బండారి క్రిష్ణకుమార్ రూ.40వేల విలువ చేసే డ్యూయల్ డెస్క్‌లను ప్రధానోపాధ్యాయులు వంగ సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలకు అందజేశారు. డ్యుయెల్ డెస్క్‌లను అందించిన వారిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెలిశెట్టి సురేష్, ఉపాధ్యాయులు మధుసూధన్‌రెడ్డి, గ్రామస్తులు రవిందర్, జక్కుల కుమార్, కిరణ్, రఘోత్తం, రాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫ్రీజర్లు బహూకరణ



చిట్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలకు చిట్యాల ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అమెరికాలో స్థిరపడిన కొడెల రూపనైట్–రాయస్‌నైట్ దంపతుల కుమారుడు రిహాన్‌నైట్ అతడి జన్మదినం సందర్భంగా వాటర్ ఫ్రీజర్లను మంగళవారం బహూకరించారు. అతడి కుటుంబ సభ్యులు డ్యారల్‌నైట్ ద్వారా రూ. 50వేల విలువ గల రెండు ఫ్రీజర్లను ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అలాగే విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి, ప్రిన్సిపాల్ భిక్షపతి, రూప సోదరులు కొడెల సదానందం, రాజమల్లు, రాంబాబు, రాజేష్, మహేష్, సాత్విక్, మణికుమార్, పాఠశాల చైర్మన్ గుర్రప్ప అశోక్, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, బొమ్మ రాజమొగిలి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి



భూపాలపల్లి అర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



108 అంబులెన్స్‌లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి



దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర తదితరులు



ఎగిరిన మువ్వన్నెల జెండా

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, యువజన, రాజకీయ, కార్మిక, విద్యార్థి సంఘాలు, వివిధ యూనియన్ల కార్యాలయాల్లో అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యులు జాతీయ పతాకాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

-సాక్షి నెట్‌వర్క్



గణపురం: కేటీపీపీలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఈ సిద్ధయ్య



భూపాలపల్లి రూరల్: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి



మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న డాక్టర్ నాగరాణి



కాళేశ్వరం ఈఓ కార్యాలయం వద్ద..



భూపాలపల్లి అర్బన్: ఆర్టిస్టుల ఆధ్వర్యంలో..



చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వినోద



మహదేవపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



కొయ్యూరు పోలీసు స్టేషన్‌లో..



కాటారం: పోలీస్‌స్టేషన్ వద్ద మహనీయుల వేషధారణల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు



టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో..



రేగొండలో..



మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న ఎస్సై శ్రీధర్



చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న సీఐ వేణుచందర్



మహాముత్తారం పోలీస్‌స్టేషన్‌లో..



చిట్యాల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సుమన్



మొగుళ్లపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..



కాటారం: తహసీల్దార్ కార్యాలయంలో..



మల్హర్: తహసీల్దార్ కార్యాలయంలో..



మహదేవపూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



గణపురంలో..



మహాముత్తారం పీఏసీఎస్ కార్యాలయంలో..



తాడిచర్ల జూనియర్ కళాశాలలో..



కాళేశ్వరం: ఆశ్రమ పాఠశాలలో..



రేగొండ గ్రామ పంచాయతీలో..



కాళేశ్వరం: జెండా ఎగురవేస్తున్న సర్పంచ్



టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



మహాముత్తారంలో..



మొగుళ్లపల్లి: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



గోరికొత్తపల్లిలో..

ఎన్నికల కోసమే గృహలక్ష్మి పథకం

టేకుమట్ల: ఎన్నికల కోసమే గృహలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. సోమవారం మండలంలోని వెల్లంపల్లిలో రాత్రి బస చేసి, మంగళవారం ఉదయం వెల్లంపల్లితో పాటు, మండలంలోని ఎంపేడు, కుందనపల్లి, గుమ్మడవెల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులతో పాటు, ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకంతో మరోసారి నిరుపేదలను మోసం చేసే ప్రయత్నం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్‌గౌడ్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

మొరాయించిన జాతీయ జెండా

కాటారం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాటారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణకు ముందు కొంత సమయం మొరాయించింది. కార్యాలయ సిబ్బంది గతంలో మాదిరిగానే జాతీయ జెండాను ఆవిష్కరణకు సిద్ధం చేశారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి పూనుకోగా జాతీయ జెండా పైకి వెళ్లాక తాడు ముడి విడిపోలేదు. దీంతో ఓ యువకుడు కార్యాలయంపైకి వెళ్లి జెండా కర్రను ఒకపైపుగా లాగి ముడి సరి చేయడంతో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.



జెండాను సరిచేస్తున్న యువకుడు

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

భూపాలపల్లి అర్బన్: వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకుడు సుధాకర్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమ్మెలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. 16 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నట్లు తెలిపారు. నోటిఫికేషన రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్‌ఎంలు సునీత, సదాలక్ష్మి, దీన, కలాప్రియ, మంజుల, కృష్ణమూర్తి, చారి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు, నాయకులు

వ్యక్తి ఆత్మహత్య

టేకుమట్ల(రేగొండ): ఒంటరి తనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రేగొండ మండలంలోని కొత్తపల్లి(బి)గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొత్తపల్లి(బి) కి చెందిన వంగ సాయిలు(54) అనే వ్యక్తి భార్య నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయింది. దీంతో ఒంటరిగా ఉంటున్నాడని, ఒంటరి జీవితాన్ని భరించలేక సోమవార రాత్రి సాయిలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, మంగళవారం చుట్టు పక్కల వారు గమనించి ఆయన కుమార్తెలకు సమాచారం అందించారు. ఈ మేరకు కూతురు రమా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మల్హర్: మండలంలోని కొయ్యూరు పీవీనగర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విరిగిపోయన స్తంభాలను, పాడైపోయిన రోడ్ల సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరిగితన మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, వల్లెంకుంట సర్పంచ్ శనిగారపు రమేష్, కొయ్యూరు ఉపసర్పంచ్ మమత, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, పీసీఎస్ డైరెక్టర్ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న శ్రీధర్‌బాబు

బీసీబంధు అందరికీ ఇవ్వాలి

మొగుళ్లపల్లి: బీసీ బంధును ప్రతి ఒక్కరికీ అందించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ బంధును లక్ష నుంచి10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 22న మండల కమిటీని నియమిస్తామన్నారు. ఈ మండల కమిటీలో ప్రజాసంఘ నాయకులు కుల సంఘల నాయకులు పాల్గొని ఈ కమిటీని సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మొగుళ్లపల్లి మండల ఇన్‌చార్జ్ గాలి సుధాకర్‌యాదవ్, జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గజ్జి జితేందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సురేష్ గౌడ్, గజ్జి రవి, ఉడుత మల్లయ్య, కొడారి రాజు యాదవ్, వేశాల సునీల్, వేషాల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.